క్లుప్తంగా

'రామక్క'కు మంత్రి పువ్వాడ అభినందన

ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యాన రూపొందించిన గులాబీల జెండాలే రామక్క.. గుర్తు గుర్తుంచుకో రామక్క.. పాటను హైదరాబాద్‌లో శుక్రవారం మంత్రి కేటీఆర్ కార్యాలయంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వీక్షించారు. ఈ సందర్భంగా పాట పాడిన గాయకులను మంత్రి పువ్వాడ అభినందించారు.

వీధి వ్యాపారులకు గొడుగులు అందజేత

ఖమ్మంగాంధీచౌక్: లయన్స్ క్లబ్ ప్రతినిధి పాయల నాగేశ్వరరావు ఆర్థిక సాయంతో క్లబ్ ప్రతినిధులు శుక్రవారం ముగ్గురు వీధి వ్యాపారులకు రూ.4 వేల విలువైన గొడుగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు టి.కృష్ణారెడ్డి, కార్యదర్శి వి.హనుమంతరావు, కోశాధికారి జనార్దన్‌రావు, జోన్ చైర్మన్ డాక్టర్ డీపీసీ రావు, సుదర్శన్‌రావు, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందించిన డీఈఓ

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక పాఠశాల 9వ తరగతి విద్యార్థిని కె.నందిని రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో శుక్రవారం ఎంపిక పోటీలు జరగగా, అండర్-17 బాలికల విభాగం నుంచి ఆమె మహబూబ్‌నగర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు ఎంపికైందని హెచ్ఎం పి.శిరీష తెలిపారు. ఈ సందర్భంగా నందినిని డీఈఓ సోమశేఖరశర్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

జేఏసీ నేతకు అస్వస్థత

నేలకొండపల్లి: నేలకొండపల్లి మండల కేంద్రంలోని శుక్రవారం దివ్యాంగుల పాలేరు డివిజన్ సమావేశం నిర్వహించారు. మహాసభ ఏర్పాట్లు, నిర్వహణ గురించి చర్చించాక సమావేశంలో జేఏసీ నేత పీ.వీ.చలమయ్య మాట్లాడుతుండగా ఒక్కసారిగి అస్వస్థతకు గురై కింద పడ్డాడు. గమనించిన సహచరులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి ఆపై ఖమ్మంకు తరలించారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగానే ఉందని వైద్యులు తెలపగా.. పలువురు ఆయనను పరామర్శించారు.

స్కాలర్‌షిప్‌నకు విద్యార్థుల ఎంపిక

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఏఎస్ఆర్ శాంతినగర్ జూనియర్ కళాశాల 2022-23వ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తయిన ఆరుగురు విద్యార్థులు ఎంహెచ్ఆర్‌డీ నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్‌లకు తమ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

పార్టీని బలోపేతం చేయాలి

నేలకొండపల్లి: గ్రామ స్థాయి నుంచే జనసేన పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ పాలేరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు డాక్టర్ మారుతిప్రసాద్, సురభి సూరజ్ కిరణ్‌లు సూచించారు. శుక్రవారం పార్టీ బాధ్యతలు స్వీకరించిన కో-ఆర్డినేటర్లను డివిజన్ నాయకులు ఘనంగా సన్మానించిన సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పార్టీ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. అధికార పక్షం వైఫల్యాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మామిడి ఉదయ్‌కుమార్, భూక్యా రాజేంద్ర, గంజి ఉదయ్, గంగాధర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

కామేపల్లి: మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు శెట్టి శ్రీనివాస్, పుచ్చకాయల బాబు ఆధ్వర్యాన బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మూడ్ కృష్ణప్రసాద్ నాయక్ పార్టీ కండవాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాష్ట్రంలో చోటులేదని, రానున్న ఎన్నికలో ఆ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శెట్టి సంతోషరావు, ముత్యం రామకృష్ణ, అండగాల అనంతరాములు, పుచ్చకాయల ఉదయ్, కిరణ్, లింగంపల్లి సంగయ్య, కోలా రామకృష్ణ, బొంగాని కృష్ణ, పెరుగు అచ్చయ్య, కోమటి రామారావు, కంపసాటి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	స్కంద
వినోద	చిన్నా
సాయిరాం	యూనివర్సిటీ, రతి నిర్వేదం
ఆదిత్య	మ్యాడ్
శ్రీనివాస	చంద్రముఖి 2
సుందర్	మిస్టరీ

- ఖమ్మంగాంధీచౌక్

కొంగరలో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న ఆర్ఓ రాజేశ్వరి, అధికారులు



నిరంతర నిఘా..!

- కొంగర క్రాస్ రోడ్డులో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు ఏర్పాటు
- పాలేరులో పర్యవేక్షణ కమిటీలు బిజీబిజీ
- నిఘా నీడల్లో పోలీస్, రెవెన్యూ అధికారులు
- ఎన్నికల నియమావళిని ఎవరూ ఉల్లంఘించకుండా పటిష్ట చర్యలు



తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్

నేలకొండపల్లి: ఎన్నికల 'కోడ్'కూసిందో లేదో.. దాని పర్యవేక్షణ కమిటీ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. ఎన్నికల అధికారుల ఆదేశాలతో పోలీసులు, రెవెన్యూ అధికారులతో పాటు ప్రత్యేకంగా నియమించిన నోడల్ అధికారులు వారి విధుల్లో నిమగ్నమయ్యారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఎక్కడికక్కడే ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ ప్రచారాలు, ప్రభావితం చేసే నాయకుల విగ్రహాలు, పోస్టర్లపై దృష్టి సారించి ముసుగులు వేయడంతో పాటు గోడ ప్రతులను తొలిగించే పనిలో పడ్డారు. ఇందులో భాగంగానే పోలీసులు నగదు, మద్యం రవాణా జరగకుండా పటిష్ట నిఘా పెంచారు. ఇందుకు పాలేరు నియోజకవర్గంలోని అంతర్రాష్ట్ర సరిహద్దు గ్రామమైన నేలకొండపల్లి మండలం కొంగర గ్రామంలో ప్రత్యేక చెక్ పోస్టు ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. అంతేకాక పాలేరు డివిజన్‌లో కూసుమంచి మండలం నాయకన్‌గూడెం, నేలకొండపల్లి ప్రధాన సెంటర్, రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

పర్యవేక్షణ పక్కా..

కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలతో పాలేరు నియోజకవర్గంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇందుకోసం పలు పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. పాలేరు డివిజన్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయికి వెళ్లేందుకు సిద్ధమయ్యాయి. నోటిఫికేషన్ వెలువడే నాటికి ఆయా బృందాలకు నేతృత్వం వహిస్తున్న అధికారులు ఎప్పటికప్పుడు తాజా పరిస్థితిని జిల్లా అధికారులకు తెలియజేస్తున్నారు. మరో వైపు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలో అందిస్తున్న సమాచారం మేరకు పర్యవేక్షణ నిఘా పెంచుతున్నారు. ఇందుకోసం ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్స్ సర్వేలైన్స్, వీడియో సర్వేలైన్స్‌లను ఏర్పాటు చేశారు. ఈనేపథ్యంలో శుక్రవారం నేలకొండపల్లి తహసీల్దార్ శ్వేతతో కలిసి అదనపు కలెక్టర్ కొంగర క్రాస్ రోడ్డు ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

పర్యవేక్షణ కమిటీలు..

- **ఫ్లయింగ్ స్క్వాడ్-3**

వేణుమనోహర్(జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి), శ్రీలత(జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి, ఖమ్మం), అజయ్‌కుమార్(జిల్లా పరిశ్రమల అధికారి, ఖమ్మం)

- **కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ ఆఫీసర్లు...**

రవీందర్‌రెడ్డి(ఖమ్మం రూరల్), రమాదేవి(కూసుమంచి), కె.జమలారెడ్డినేలకొండపల్లి), శ్రీనివాసరావు(తిరుమలాయపాలెం) కాగా, వీరికి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లను కేటాయించారు.

- **స్టాటిస్టిక్స్ సర్వేలైన్ కమిటీ..**

నాయకన్‌గూడెం(కూసుమంచి మండలం), రంజిత్, దేవేందర్(ఆర్అండ్‌బీ ఏఈఈలు), బి.శ్రీనివాసరావు(ఇరిగేషన్ ఏఈఈ, తిరుమలాయపాలెం)

- **చెక్‌పోస్ట్ ప్రాంతాల్లో సభ్యులు..**

1. ఖమ్మం రూరల్ బైపాస్ రోడ్డు, పెట్రోల్ బంక్ సెంటర్
శ్రీనివాస్(పీఆర్, ఏఈ), కోటేశ్వరరావు(ఆర్ అండ్‌బీ డీఈఈ), శ్రీకాంత్(ఆర్అండ్‌బీ, డీఈఈ)
2. నేలకొండపల్లి ప్రధాన సెంటర్
ప్రసాద్(పీఆర్, ఏఈఈ), టి.నరేశ్(ఏఈఈ ఇరిగేషన్)

అందరూ సహకరించాలి..

పాలేరులో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయి. ఎన్నికల నిర్వహణ కోసం పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాం. అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం.

– రాజేశ్వరి, పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి

రాబోయేది బీసీల రాజ్యమే..



సమావేశంలో పాల్గొన్న బీసీ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: రాబోయేది బీసీల రాజ్యమేనని బీసీ నేతలు తెలిపారు. శుక్రవారం బీసీ జేఏసీ కార్యాలయంలో తెలంగాణలో రాజకీయాలు-బీసీల పాత్ర అనే అంశంపై డిబేట్ నిర్వహించిన సందర్భంగా పలువురు మాట్లాడారు. బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అణగదొక్కుతున్నారని, బీసీల ఐక్యతతో ఖమ్మం జిల్లాలో మూడు స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు బీసీలతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీజేఏసీ గౌరవ అధ్యక్షుడు పాల్వంచ రామారావు, డాక్టర్ కేవీ.కృష్ణారావు, టీవీ రాజు, చైతన్య, సత్యనారాయణ, మంద సరస్వతి, గోపగాని శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కోటపాడు వార్డు సభ్యులు

రఘునాథపాలెం: మండలంలోని కోటపాడుకు చెందిన ఇద్దరు వార్డు సభ్యులు గ్రామ సర్పంచ్ బాతుల రమణిసుధాకర్ ఆధ్వర్యాన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్‌చార్జ్ తంబూరి దయాకర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన 3వ, 9వ వార్డు సభ్యులు చంద్రకాని నాగమణి, తడికమల్ల ప్రభాకర్‌లకు పార్టీ కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగర నరేశ్, పార్టీ నాయకులు చెల్లా పుల్లయ్య, మాజీ సర్పంచ్ తంగళ్ళపల్లి వెంకన్న, బాతుల వెంకన్న, షేక్ సలీం ఉన్నారు.

కలెక్టర్‌కు విజ్ఞప్తి

నేలకొండపల్లి: మోటాపురం గ్రామంలో మోటార్ల దొంగతనాలు, కోతులు, కుక్కల బెడదతో తాము ఊళ్లో ఉండలేకపోతున్నామని.. ఆదుకోవాలని కలెక్టర్‌కు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. వివరాల్లోకి వెళితే.. గ్రామంలో ఇటీవల దాదాపు 30 మోటార్ల వరకు దొంగలు ఎత్తుకుపోయారని, తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోవడంతో పాటు వ్యవసాయం వదులేసుకునే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అంతేకాక ఓ వైపు కోతులు, మరోవైపు కుక్కల బెడదతో ప్రజలతో పాటు మూగజీవాలు కూడా దాడులకు గురికావాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గోడును ఎవరూ పట్టించుకోవడం లేదని.. ఇక చేసేదేమి లేక ఊరినే ఖాళీ చేసి వెళ్తామని గ్రామస్తులు వాట్సాప్ ద్వారా కలెక్టర్‌కు సందేశం పంపిస్తున్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం



నేలకొండపల్లి: మంగాపురంలో ట్రాక్టర్ నడుపుతున్న ప్రసాద్‌రెడ్డి

తిరుమలాయపాలెం/నేలకొండపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో పర్యటించి ఆరు గ్యారంటీ కార్డులను ఇంటింటికి పంచుతూ ప్రచారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల బాగు కోరే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని, ఆరు గ్యారంటీలతో అందరికీ మేలు ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతేకాక ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబసభ్యులను పరామర్శించడంతో పాటు ప్రమాదాలతో గాయపడిన వారిని కలిసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, పాలేరు నియోజకవర్గ నాయకుడు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, రామసహాయం అరవింద్ రెడ్డి, పోట్ల కిరణ్, జడల నగేశ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ దీరావత్ రాధాకృష్ణమూర్తి, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, సీత్యా, శ్రీను, గోప్యా, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ..

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల గ్రామంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గోడ పోస్టర్లను డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలతో విసుగు చెందిన ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అదే విధంగా గడపగడపకు కాంగ్రెస్ అనే నినాదంతో మండలంలోని గరిడేపల్లి, బండిపాడు గ్రామాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ చైర్మన్ జి.రవి ముమ్మర ప్రచారం నిర్వహించారు.

క్రికెట్ టోర్నీ సక్సెస్‌పై అభినందనలు

ఖమ్మంలీగల్: ఖమ్మంలో న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్‌ను నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన విజయవంతంగా నిర్వహించిన దిలీప్ చౌదరి, వెక్కిరాల రాంబాబులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ బార్ కార్యవర్గం, సీనియర్ క్రికెటర్ ప్రసన్న, కిశోర్, అశోక్, కార్తీక్, నల్లగొండ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నీలిమ

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకరవాయి హోమియో వైద్య కేంద్రం డాక్టర్ నీలిమ సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పీఓ రామయ్య అధ్యాపకులు శ్రీనివాసరావు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకే దసరా వేడుకలు



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: హిందూ ధర్మ పరిరక్షణ కోసం దసరా వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ అని, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం నుంచి 47వ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభమవుతున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించే శరన్నవరాత్రోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవత అనిల్‌కుమార్, కోశాధికారి కొత్తమాసు హేమసుందర్ రావు, గోళ్ల భాస్కర్ రావు, బిజ్జాల ఈశ్వరరావు, మద్ది వెంకట వీరభద్రరావు, డాక్టర్ డీపీసీ రావు, చెరుకూరి వెంకట శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు గోప్యంగా ఉంచుతాం..



రఘునాథపాలెం: మాట్లాడుతున్న కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం మయూరిసెంటర్/ రఘునాథపాలెం: ఎన్నికల నిర్వహణకు సంబంధించి సీ విజిల్ యాప్‌లో ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు అట్టి ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఖమ్మం ఆర్ఓ, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం నగరంలోని సెయింట్ మేరీ హైస్కూల్, రమణ గుట్ట ప్రాంతాల్లో పర్యటించి బీఎల్‌వోలు, సూపర్‌వైజర్ల విధులను పర్యవేక్షించారు. అలాగే రఘునాథపాలెం రైతువేదికలో సీ విజిల్ యాప్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ సవరణ, నమోదు, చనిపోయిన వారి పేర్ల తొలగింపు వంటి వాటిని జాగ్రత్తగా పరిశీలించి పూర్తి చేయాలని, సీ విజిల్ యాప్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత బీఎల్ఓలు, సూపర్‌వైజర్లదేనని, ఒక్కో బీఎల్ఓ కనీసం 50 మంది యువతను ఎంపిక చేసి యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలన్నారు. కొత్త ఓటర్లకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు కొత్తగా వివాహం అయిన ఆడవారి ఓటు పుట్టింటి దగ్గర ఉందా? లేక అత్తగారి ఇంటికి మార్చుకున్నారా వంటి వాటిని పరిశీలించాల్నారు. డూప్లికేట్ ఓటర్ల జాబితా తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ విల్సన్‌టెన్నీ, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నేలకొండపల్లి: ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సదాశివాపురంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ నాయకులను గ్రామాల్లోకి రానివ్వమని పేర్కొన్నారు. దళిత బంధు, గృహలక్ష్మి పథకాలను నిరుపేదలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పడిశాల వెంకన్న, నేలకొండపల్లి, ముదిగొండ మండలాల అధ్యక్షులు మేళ్లచెరువు నాగేశ్వరరావు, కొత్తపల్లి నరసింహా, యండ్రాతి శ్రీను, కొమ్ము రాములు, జిల్లపల్లి రంగయ్య, శ్రీకాంత్, చిర్రా వెంకయ్య, కొమ్ము నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్ల మండల కమిటీ ఎన్నిక



నూతన కమిటీని అభినందిస్తున్న జిల్లా బాధ్యులు

కూసుమంచి: కూసుమంచి మండల ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ నూతన మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బొల్లికొండ శ్రీకాంత్, కార్యదర్శిగా తిమ్మట్ల సైదులు, కోశాధికారిగా వడిత్య నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు దేవర, నాగేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకట్, ఉస్మాన్, యాకుబ్, జెర్రిపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోండి



కొత్తలింగాలలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కామేపల్లి: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పీహెచ్‌సీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చందన అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం పలువురిని పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుధారాణి, దూప్‌సింగ్, రాజు, సక్కుబాయి, రమాదేవి, సునీత, గీతాబాయి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాల్లో బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నగరంలోని పలు ప్రైవేట్ విద్యాలయాల్లో శుక్రవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి విద్యాలయాల ప్రాంగణంలో అమర్చి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడిపాడి సందడి చేశారు. అనంతరం పండుగ విశిష్టలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంస్పోర్ట్స్: కవిత డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ నీలిమ, తదితరులు



శ్రీచైతన్య ఒలంపియాడ్‌లో పూజలు చేస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య



అభ్యాసన పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలతో చిన్నారులు



స్మార్ట్‌కిడ్జ్‌లో కోలాటం ఆడుతున్న డైరెక్టర్ చింతనిప్ప సుకన్య, ఉపాధ్యాయినులు



న్యూవిజన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు